



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 12 నవంబర్ 2024 పేజీలు : 04


# మున్సిపల్ తాత్కాలిక చైర్మన్‌గా బలరామిరెడ్డి

**- నోటిఫికేషన్ జారీలో తీవ్ర జాప్యం**



బలరామిరెడ్డి



ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కౌన్సిలర్లు

**హిందూపురం, నవంబర్ 11 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ తాత్కాలిక చైర్మన్‌గా వైసిపికి చెందిన ప్రస్తుత వైస్‌చైర్మన్ ఎం.బలరామిరెడ్డిని నియమిస్తూ మున్సిపల్‌శాఖ డిఎంఎ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 14న అప్పటి మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ తన పదవికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. దాదాపు మూడు నెలలు కావస్తున్నప్పటికీ చైర్మన్ పోస్టు ఖాళీగా వుండడంతో మున్సిపల్‌శాఖ ఉన్నతాధికారులు ఈ మేరకు తాత్కాలిక చైర్మన్‌ను నియమించారు. అభివృద్ధి పనులు ఆమోదం మొదలగు వాటికి అటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. నూతన చైర్మన్‌ను ఎన్నుకునేంతవరకు బలరామిరెడ్డి ఆ పదవిలో కొనసాగుతారు. ఇదిలా వుండగా స్థానిక ఎన్నికల కమీషన్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుండడంతో తెలుగుదేశం పార్టీ శిబిరంలో అసహనం వ్యక్తమవుతోంది. 38 మంది మున్సిపల్ కౌన్సిలర్లలో 6 మంది టిడిపి వారు వుండగా 12 మంది వైసిపి కౌన్సిలర్లను టిడిపిలో చేర్చుకున్నారు. బిజెపి సహా మరొక కౌన్సిలర్ మద్దతిస్తున్నారు. చైర్మన్ ఎన్నికకు పూర్తి బలం వున్నప్పటికి మున్సిపల్ పీఠం వైసిపి నుండి టిడిపి వశం కావడంలో ఇంకా ఆలస్యం అవుతోంది. సీనియర్ మున్సిపల్ కౌన్సిలర్, సమర్థవంతమైన నాయకుడు డిఇ రమేష్‌ను చైర్మన్ పదవికి ఎమ్మెల్యే బాలకృష్ణ ఎంపిక చేశారు. టిడిపి శిబిరంలో చేరిన వైసిపి కౌన్సిలర్లను కాపాడుకునేందుకు వారం రోజులుగా హైదరాబాద్‌లో క్యాంపు రాజకీయాలు నిర్వహించారు. నోటిఫికేషన్ ఇప్పట్లో వచ్చేలా లేదని తెలుసుకుని క్యాంపు నుండి సోమవారం ఉదయం ఉసూరుమంటూ ఆ కౌన్సిలర్లు అందరూ తిరిగి ఇక్కడికి వచ్చేశారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలో వుండగా హిందూపురంలో స్వయంగా బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్నా మున్సిపల్‌చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ రావడంలో తీవ్ర అలస్యం కావడంపై టిడిపి నాయకులు, కౌన్సిలర్లు అయోమయానికి గురవుతున్నారు.

# సమస్యల వలయంలో గురుకులం




పాఠశాల ఆవరణంలో మురికి మయంగా,పిచ్చి మొక్కలు, కంప చెట్లతో నిండిన దృశ్యాలు

**- బయటే స్నానాలు చేస్తున్న విద్యార్థినీలు**
**- అసౌకర్యాల మధ్య విద్యార్థుల చదువులు..**
**-మురికి వాడను తలపిస్తున్న పాఠశాల ఆవరణం**
**- తిష్టవేసిన సమస్యలు పట్టించుకోని ప్రిన్సిపాల్**

**కంబదూరు, నవంబర్ 11 ప్రభాతవార్త**

చైతన్యానికి వేదిక కావాల్సిన గురుకుల పాఠశాలలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉండడంతో అసౌకర్యాలు మధ్య విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. ఐదో తరగతి నుంచి ఇంటర్‌మీడియెట్ వరకు దాదాపు 670పైగా విద్యార్థులన్న ఈ పాఠశాలలో స్నానపు గదులలో నీటి సరఫరా లేక బయటి విద్యార్థినీలు స్నానమాచరిస్తున్నారు. పలుమార్లు సమస్యను ప్రన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆమె ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో సమస్యలు తిష్ట వేయడంతో విద్యార్థులు తల్లిదండ్రుల వద్ద తమ గోడును వెళ్లబెట్టుకుంటున్నారు. సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడం బయట స్నానాలు చేయాల్సి వస్తుందని విద్యార్థినీలు చెప్పకనే చెబుతున్నారు. మరుగుదొడ్లను గత కొద్ది నెలల నుంచి శానిటేషన్ చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. అనేక సార్లు రోగాల భారిన పడినట్లు వారు చెబుతున్నారు.




ప్రధానంగా పాఠశాల నుంచి వచ్చే వ్యర్థపు నీరు బయటికి వెళ్లకుండా ఆ ప్రాంగణంలో నిల్వ ఉండిపోవడంతో మురికి కాలువను తలపిస్తోందని దీంతో విద్యార్థినీలు రోగాల భారిన పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలచుట్టూ విపరీతమైన పిచ్చి మొక్కలు పెరిగినప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత, బండారు శ్రావణిశ్రీ




అసెంబ్లీ సమావేశాల్లోని ఎమ్మెల్యే పరిటాల సునీత, బండారు శ్రావణిశ్రీ దృశ్యాలు

**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం సమాచార శాసనసభ్యులతో కలిసి పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శాసనసభ్యులు బండారు శ్రావణిశ్రీ, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భవితను మార్చబోతున్న రూ.2.94 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర మంత్రి పయ్యావులక ఏశశ్ శాసనసభలో ప్రవేశ పెట్టారు.

# డిసెంబర్ లోపు జాతీయ రహదారుల పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 11 ప్రభాతవార్త**

జిల్లాలో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544డిడి, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150ఎ జాతీయ రహదారులకు సంబంధించి వచ్చే డిసెంబర్ నెలాఖరులోపు భూసేకరణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544డిడి, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150ఎ జాతీయ రహదారులు, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, పవర్‌గ్రిడ్ టవర్స్, ఏపి ట్రాన్స్‌కో, జెన్‌కో, ఏపి సోలార్ కార్పోరేషన్, రైల్వేస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544డిడి, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150ఎ జాతీయ రహదారులకు సంబంధించి సకాలంలో భూమి అప్పగింతలో ఎలాంటి పెండింగ్ వుంచరాదన్నారు. ఎన్‌హెచ్-67 రహదారికి సంబంధించి ప్రత్యేక టీం ఏర్పాటు చేసి పనులు చేయాలని, అధికారులు నిర్లక్ష్యం వీడి పనిచేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. భూసేకరణకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, పవర్‌గ్రిడ్ టవర్స్, ఏపి ట్రాన్స్‌కో, జెన్‌కో, ఏపి సోలార్ కార్పోరేషన్, రైల్వేస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, పవర్‌గ్రిడ్ డిజిఎం వెంకన్న, ఎన్‌హెచ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారవేదిక అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 11 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఆయాశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 427 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో అర్జీలను అందించేందుకు వచ్చిన ప్రజల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ సమస్యలను తెలుసుకున్నారు. వికలాంగులు ప్రత్యేకంగా కూర్చునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి లిఫ్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం వేగంగా చూపించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిశాఖ నుండి యాక్షన్ టేకెన్ రిపోర్టును తయారు చేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమ పథకాలను సంబంధించిన వివేదికలను తయారు చేసుకోవాలని, ఈ పథకాల్లో రాష్ట్రంలో అనంతపురం జిల్లా ఏ స్థానంలో కొనసాగుతున్నామో తెలియచేసే విధంగా నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం సంబంధించిన పోస్టర్లను, క్యాన్సర్‌ను నివారించవచ్చు, డిస్టిక్ లెవల్ యువత ఉత్సవ్-2024కు సంబంధించిన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది పేదల, రైతుల సంక్షేమ బడ్జెట్

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



శాసనసభలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, నవంబర్ 11 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం శాసనసభలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ పేదల, రైతు సంక్షేమ బడ్జెట్ అని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. తన సహచర శాసన సభ్యులతో కలిసి సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు మెచ్చుకునేలా 2024-25 వార్షిక బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ప్రవేశ పెట్టారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టి వేస్తే, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని, ఇప్పటికే 4,500 కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్లు వేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు ఈ బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రిప య్యావుల కేశవ్, ఎంపి దగ్గుపాటి పురందేశ్వరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్‌ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు



మంత్రి నారాలోకేష్‌ను సన్మానిస్తున్న ఎంఎస్.రాజు

**మడకశిర నవంబర్ 11 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తిరుమలలో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఐటి శాఖా మంత్రి నారాలోకేష్‌ను సోమవారం కలసి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంత్రి నారాలోకేష్‌ను ఘనంగా సన్మానించి శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. మంత్రి నారాలోకేష్ శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంఎస్.రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ప్రారంభించిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ



గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం కల్చరల్, నవంబర్ 11 ప్రభాతవార్త**

నగరంలోని విద్యుత్ సర్కిల్‌లో ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బా ్యంకును సోమవారం అనంతపురంఎంపి అంబికా లక్ష్మినారాయణ ఘనంగా ప్రారంభించారు. గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ జిలాని అధ్యక్షతన బ్యాంకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, అనంతపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్ మురళీధర్, జనసేన రాష్ట్రనేత బోనలోయిన శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ.. ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు నాలుగో బ్రాంచ్ ప్రారంబించడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్రంలో 40కిపైగా సహకార బ్యాంకుల్లో ఉంటే వాటిల్లో వందేళ్ల చరిత్ర కలిగిన బ్యాంకులు చాలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి ధర్మవవరం రెవెన్యూ డివిజన్ ఫరిధిలో గ్రామ సభలు

**- నాయకులు, ప్రజలు పాల్గొనాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామ సభలు నేటి నుంచి ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధజలో ప్రారంభం కానున్నాయి. ధర్మవరంరెవెన్యూ డివిజన్‌పరిధిలోని ధర్మవరం నియోజకవర్గంతోపాటు, రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని అన్ని రెవెన్యూ గ్రామాలోల ఈ గ్రామ సభలు జరుగుతాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, తహశీల్దారు, ఇతర మండల అధికారులంతా హాజరవుతారని, గ్రామంలో సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ సభలు జరుగుతాయని ఈ సందర్భంగాపరిటాల సునీత అన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు.



## ఘనంగా భారతరత్న డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవం




ఉత్తమ టీచర్లకు అవార్డులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

భారతరత్న డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవాలలో భాగంగా అనంతపురం నగరం టవర్‌క్లాక్ దగ్గర ్లో సోమవారం ఉదయం ఆయన విగ్రహానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం నగర మేయర్ వాసిమ్, నగర డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, మైనార్టీ నాయకులు, మత పెద్దలు పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వారి 137వ పుట్టిన రోజున జాతీయ విద్యా దినోత్స వంగా కూడా జరుపుకుంటున్నామన్నారు. టవర్‌క్లాక్ దగ్గరున్న భారతరత్న డా.మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. వీరితోపాటు ఎంపి, జడ్పి చైర్మన్, మేయర్, డిప్యూటీ మేయర్లు ఉన్నారు. జడ్పి మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు జరిగిందని, ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్నటువంటి మత పెద్దలు, జిల్లా అధికారులు, విద్యార్థులకు ఆజాద్ జన్మదినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మైనార్టీల కోసం ట్యూషన్ ఫీజును 4996 మందికి 4 కోట్ల 79 లక్షలు ఇవ్వడం జరిగిందని, ట్యూషన్ ఫీజ్ రీయింబర్స్ మెంట్ (ఆర్‌టిఎఫ్) 4014 మందికి 2.77 కోట్లు, విదేశీ విద్య ఒక్కరికి 26.16 లక్షలు, పాస్టర్లకు గౌరవ వేతనం 235 మందికి 1.41 కోట్లు, ఇమా మ్, మౌజాన్స్ 298 మందికి 5.36 కోట్లు, ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం 24 మందికి అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, నార్పల వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మొట్టమొదటిగా విద్యాశాఖ మంత్రిగా పని చేసే ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, వారి స్ఫూర్తితో మైనార్టీ విద్యార్థులకు ప్రోత్సహిస్తూ, అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని, తద్వారా మంచి విద్యావేత్తలుగా తయారు చేసే విధంగా ఈ ప్రభుత్వం చూస్తోందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. డాక్టర్ జనరల్ మౌలానా అ బ్ల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవ, జాతీయ విద్యా దినోత్సవం శుభాకాంక్షలు ఇలా ఒకే రోజు జన్మదినోత్సవం, విద్యా దినోత్సవం జరుపుకో వడం తద్వారా ఆయన ఎంత గొప్పవారు అందరూ గ్రహించాలన్నారు. వారి గొప్పతనాన్ని మనం తెలుసుకొని భావితరాల వారికి తెలియజేసే విధ:గా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ అధికారి జిల్లా అధికారి రామసుబ్బారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, వివిధ మైనార్టీ సంఘ సంస్థల నాయకులు, మత పెద్దల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 90 పిటీషన్లు

**- ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించండి : ఎస్పీ జగదీష్**

**అనంతపురం, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టం ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ జగదీష్ తెలిపారు. సోమవారం అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 90 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాకముఖి మాట్లాడారు. వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి దసరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాచరు. భార్యాభర్తల గొడవలు కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపుమ ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.




ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడుతున్న ఎస్పీ



అర్జిలు ఇచ్చేందుకు వచ్చిన ఫిర్యాదుదారులు

02ATP11_02ATP11.qxd 11-11-2024 PM 11:34 Page 1



## మానవత్వం చాటుకున్న డిఎస్‌పి



గాయపడిన బాలున్ని ఆసుపత్రిలో చేర్పించిన దృశ్యం

హిందూపురం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

హిందూపురం డిఎస్‌పి మహేష్ మానవత్వం చాటుకున్నారు. కొత్తచెరువు - గోరంట్ల మార్గంలో గంటల మారెమ్మ ఆలయం సమీపంలో ధర్మవరం నుండి గోరంట్లకు వెళుతున్న ఆర్టీసి బస్సు గోరంట్ల నుండి అనంతపురం వెళుతున్న బైకును ఢీ కొంది. ఈ ఘటనలో బైకుపై వెళుతున్న అనంతపురం పట్టణానికి దేవేంద్ర అతని కుమారుడు శరత్ గాయపడ్డారు. ఈ క్రమంలో విధి నిర్వహణలో భాగంగా పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయానికి వెళుతున్న హిందూపురం డిఎస్‌పి మహేష్ ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి తన కారులో క్షతగాత్రులను పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసంనతమ సిబ్బందితో అనంతపురంకు పంపారు. డిఎస్‌పి తీరును పలువురు ప్రశంసించారు.

## బాల్‌బ్యాడ్మింటన్‌లో స్టేట్ లెవెల్‌లో ఒకరు విజేత..మరో ఇద్దరు ఎంపిక

గోరంట్ల, నవంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న భవిష్యలక్ష్మి రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ అండర్-19లో స్టేట్ లెవెల్ సెకంట్ ప్లేస్ సాధించి విజేతగా నిలిచింది. గోరంట్ల పట్టణానికి చెందిన కండక్టర్ ప్రకాష్, పద్మావతి దంపతుల కుమార్తె భవిష్యలక్ష్మి ఈ నెల 9న ఏలూరు సమీపంలోని పెద్దవేగిరిలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవడం అభినంద నీయమని ప్రధానోపాధ్యాయురాలు హేమలత, పిడి సూర్యనారాయణమ్మలు విద్యార్థిని అభినందించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న పల్లవి అండర్-14, కళ్యాణి అండర్-17 బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

## అథ్లెటిక్స్‌లో సిరివారం విద్యార్థినికి కాంస్య పతకం

లేపాక్షి, నవంబర్ 11 ప్రభాతవార్త



ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మండలంలోని సిరివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సర్పంచు నేత్రావతి కుమార్తె స్ఫూర్తి అథ్లెటిక్స్‌లో కాంస్య పతకాన్ని సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, పిడి సంపత్‌కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా కైకరంలో జరిగిన 4 ఇంటు 100మీటర్ల పరుగుపందెంలో ఆమె కాంస్య పతకాన్ని కైవశం చేసుకుందన్నారు. అదేవిధంగా 8వ తరగతి చదువుతున్న అభిలాష్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. 7వ తరగతి చదువుతున్న మహిధర్ అన్నమయ్య జిల్లా అంగళ్లలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వారు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సహకరిస్తాం

లేపాక్షి, నవంబర్ 11 ప్రభాతవార్త



మదన్‌మోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి గొంగటిపల్లి గ్రామానికి చెందిన గాజుల మదన్‌మోహన్ తనవంతుగా 60 వేల రూపాయల విలువ చేసే నాలుగు టిప్పర్ల కంకర అందచేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం సాయంత్రం మదన్‌మోహన్ నివాసంలో కలిసిన జర్నలిస్టులకు తమవంతు సహాయ సహకారాలు అందించడమే కాకుండా నిర్మాణం పూర్తయ్యే వరకు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించారు.

## ప్రేమించింది..పెళ్లాడింది.. 8 నెలలకే ప్రాణం పోగొట్టుకుంది

- కలకత్తా వాసి అనుమానాస్పద మృతి

గోరంట్ల, నవంబర్ 11 ప్రభాతవార్త



జ్యోతి (ఫైల్‌ఫోటో)

పెళ్లి ముచ్చట జరిగి ఏడాది కాకనే పెళ్లయిన 8 నెలలకే మూడు నెలల గర్భవతిగా తల్లి తనాన్ని పొంది అనుమానంతో కానరాని లోకానికి తరలివెళ్లింది ఆ అభాగ్యురాలు జ్యోతి (23). ఎక్కడో కలకత్తా ప్రాంతంలో జన్మించి గోరంట్ల ప్రాంతంలో జ్యోతి మృతి చెందింది. వివరాలు ఇలా వున్నాయి. జ్యోతి ప్రేమించి డాక్టర్ దీపక్‌ను 8 నెలల క్రితం వివాహం చేసుకుంది. ఈ నేపథ్యంలో మూడు నెలల గర్భవతి అయిన తరుణంలో ఆదివారం షుగర్ హై లెవల్‌కు వచ్చిందని గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి చేరింది. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హిందూపురం వెళ్లాలని సూచించడంతో సమీప బంధువులు హిందూపురం తరలిస్తుండగా జ్యోతి మృతి చెందినట్లు వెంట వెళ్లిన ఆమె మరిది బిశ్వాస్ తెలిపారు. జ్యోతి మరణంపై హిందూపురం వైద్యులు అనుమానం వ్యక్తం చేస్తూ శవ పరీక్షల అనంతరం జ్యోతి మృతికి కారణాలు తెలియచేస్తామని చెప్పిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల దర్యాప్తులో వాస్తవ విషయాలు తెలియాల్సి వుంది.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త



కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వున్న శ్రీబసవేశ్వర శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## అర్ధాంతరంగా ఆగిన విరపసముద్రం - పుల్లికుంట రోడ్డు పనులు పూర్తి చేస్తాం

- మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి తిప్పేస్వామి

అమరాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని గత వైకాపా ప్రభుత్వంలో ఆగిపోయిన పులికుంట - వీరపసముద్రం రోడ్డు పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామని మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి స్థానిక నాయకులకు తెలియచేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంపై జరిగిన సమావేశానికి టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్యదర్శి నవీన్‌కుమార్, యువనాయకుడు మంజునాథ్, పట్టణ అధ్యక్షులు నాగరాజు, నియోజకవర్గ బిసి సెల్ ఉపాధ్యక్షుడు మంజుతారక్, మైనార్టీ నాయకుడు దాదాపీర్, కుమార్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు. అమరాపురం మండల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆయన నాయకులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి కేవలం మూడు నెలలు మాత్రమే అయిందని నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ విజయానికి కారకులని ఓపిక సహనంతో వుండి పనులు చేసుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి మేము సిద్ధంగా వున్నామని ఆలస్యమైన మీ యొక్క ఆశయాన్ని నెరవేరుస్తామని పేర్కొన్నారు. మీకు ఎల్లవేళలా ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు తాను కూడా వుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కృష్ణమూర్తి, రవి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బంగారుపాలెం తిప్పేస్వామి, డీలర్ స్టూడియో హనుమంతు, శివరం పంచాయతీ కన్వీనర్ ప్రభాకర్, హాలుకూరు పంచాయతీ కన్వీనర్ చన్నబసప్ప, వివేక్, ఎంపిటిసి ఓంకార్‌స్వామి, సర్పంచు ధనుంజయ, మాజీ సర్పంచు చంద్రశేఖర్‌గౌడ్, పరమేశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి-మాజీ ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర నవంబర్ 11 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక యాదవ కళ్యాణమంటపంలో సోమవారం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో ఏరా ్పటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని సభ్యత్వ నమోదు చేసుకొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ భరోసా కల్పిస్తుందని గ్రామంలోని పార్టీ కార్యకర్తలందరికి తెలియజేసి సభ్యత్వం చేసుకొనే విధంగా చూడాలని కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇంఛార్జ్‌లు, కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆనిమేటర్లుకు దిశా నిర్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, అన్ని మండలాల కన్వీనర్లు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, జడ్పిటీసీలు, మాజీ జడ్పిటీసీలు, కౌన్సిలర్లు, మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఏడుమందెమ్మ విగ్రహ ప్రతిష్టాపన.. జలది ఉత్సవం



జలది ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అగళి, నవంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని దొక్కలపల్లి గ్రామ సమీపంలోని ఏడు మందమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. హోమాది కార్యక్రమాలు పూర్తి అయిన వెంటనే 3వ రోజు సోమవారం కలిశ స్థాపన, విగ్రహాల ప్రతిష్టాపన, జలది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దొక్కలపల్లి పొలిమేరలో ఉన్న అక్కకర దేవరపల్లి అనే గ్రామం 500 సంవత్సరాల క్రితం ఉండేది, కాల క్రమేనా అక్కడ ఊరు మాయమై అక్కడ నివశిస్తున్న వంశస్తులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. వలస వెళ్లిన పూర్వీకుల వంశస్తులు చెక్క విగ్రహాలను పున:ప్రతిష్టించి రాయితో నిర్మించిన ఆనలయాన్ని అలంకరించి గోపురాన్ని ఏర్పాటు చేసి దేవాలయాన్ని పున: ప్రతిష్ట చేశారు. సోమవారం జలిది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవ వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేశారు. ప్రతిష్టాపన అనంతరం పూజా కార్యక్రమాలకు హాజరైన వారికి మహా మంగళ హారతి ఇచ్చారు. అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా వేద పండితులు మూడు రోజులుగా కీర్తనలను చేశారు. హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## నేటి నుండి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా తరగతులు

అమరాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త



ఎంపిడిఒ రామారావు

మండలంలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 2025-26 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ రామారావు తెలిపారు. 12న ఏఇపిఆర్, ఏఇ ఆర్‌డబ్ల్యుఎస్, ఏపిఎం, ఏపిఒ, వెటర్నరీ అసిస్టెంట్, ఐసిడిఎస్, వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, స్వయం సహాయక సంఘాల విఒలకు శిక్షణ కార్యక్రమాన్ని మొదటి రోజు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 13న బుధవారం జెడ్‌పిటిసి, ఎంపిపి, వైస్‌ఎంపిపిలు, ఎంపిటిసిలు, కో ఆప్షన్ మెంబర్, గ్రామ పంచాయతీ సర్పంచులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణకు హాజరయ్యే వారు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు అధార్ లింక్ అయిన మొబైల్‌ను తీసుకుని రావాలని ఆయన తెలిపారు.

## బత్తలపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బత్తలపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త

బత్తలపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఐ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పలువురు రైతులతో కలసి రైతుసంఘం నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం తహశీల్దార్‌కు వినతిప్తం అందజేశారు. ఈ సందర్భంగా ఏపి రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య మాట్లాడుతూ మండలంలో రైతులు ఖరీఫ్ సీజను ప్రారంభలో అరకొరగా కురిసిన వర్షాలకు వేరుశనగపంట సాగు చేశారని, మరికొందరు తమ భూములను బీడుగా వదలివేశారన్నారు. పంట సాగు చేసిన రైతులు వర్షాలు లేక పెట్టుబడులు దక్కని పరిస్థితులలో తీవ్రంగా నష్టపోయారన్నారు. పంటల సాగుకు చేసిన అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, ప్రభుత్వమే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. అంతేకాక రైతులకు పెట్టుబడి సాయాన్ని తక్షణం అందించాలని, బత్తలపల్లి మండలాన్ని కరువు మండలంగా గుర్తించి రైతులను ఆదుకోవాలంటూ నినాదాలు చేస్తూ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిటికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం మండలాధ్యక్షులు సత్యప్ప, రామక్రిష్ణ, రీందాసు, బందల నారాయణస్వామి, మారెక్కలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక విద్యా వ్యవస్థకు బాటలు వేసిన మహానీయుడు ఆజాద్




అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త

దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ విద్యా వ్యవస్థను సమూలంగా మార్చటానికి అడుగులు వేసిన తొలి వ్యక్తి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మినారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ హర్ష వర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా స్థానిక రేగాటిపల్లి రోడ్డులో గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో భారతరత్న డా.మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలను విద్యార్థులు, అధ్యాపకులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ లక్ష్మినారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన కామర్స్ విభాగాధిపతి కృష్ణయ్యను సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేసిన మైలానా ఆజాద్ జన్మదినమైన నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఒ రమేష్, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా ప్రపంచాన్నే జయించ వచ్చు




మాట్లాడుతున్న అధ్యాపకులు

ధర్మవరం, నవంబర్ 11 ప్రభాతవార్త

ధర్మవరంలోని స్థానిక కె.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.త్రివేణి అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన ఇసపాల్ డా.త్రివేణి మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇండియాకు చేసిన త్యాగం మరువలేనిది, స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో అరబ్ దేశాల మద్దతును (ఇండియాకు) తెలిపేలా కృషి చేశారన్నారు. విద్య ద్వారా ప్రపంచాన్నే జయించవచ్చని, విద్య ఉంటే ప్రపంచంలో గౌరవం, విద్య ఉంటే ప్రతి ఒక్కరు దిగ్విజయుడని, విద్య ప్రపంచ సూచిక తెలియచేస్తు ఆజాద్, వేదాంతి, పండితుడు,రాజకీయవేత్త, తత్వవేత్త, భారతదేశ విద్యా రంగంలో శాశ్వతమైన కృషిని చేపట్టిన అత్యుత్తమ మేధావి, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1947 నుంచి 1958 వరకు భారతదేశం మొదటి విద్యాశాఖ మంత్రిగా వనరుల అభివృద్ధి మంత్రిగా పని చేశఈ కార్యక్రమంలో డా.ఎస్. షమీవుల్లా, డాక్టర్ ఎస్.చిట్టెమ్మ, ఎం.భువనేశ్వరి, ఎ.కిరన్‌కుమార్, సరస్వతి, మీనా, బి.ఆనంద్, హైమావతి తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ డా.బి.త్రివేణి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు



మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం, నవంబర్ 11 ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యంయండి ఇమామ్ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం లోని కోట ప్రభుత్వ మున్సిపల్ హై స్కూల్‌లో మైనార్టీ వెల్ఫేర్ డే సందర్భంగా ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ అసోషియేషన్ (యంయండిఏ) ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహజంచడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలసి కేక్ కట్ చేయించిమిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంయండిఏ నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ మొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రోషన్ జమీర్, ధర్మవరం నియోజకవర్గం అధ్యక్షుడు సయ్యద్ దాదాపీర్, ధర్మవరం నగర అధ్యక్షులు ముల్లా ఫరూఖ్, మదీనా మసీదు క మిటీ సభ్యులు ఇనాయతుల్లా, శామీర్, ఇలియాజ్, జిక్రియా ఖాన్, వలీ, అప్సర్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపి చరిత్రలో నిలిచిపోయే అత్యుత్తమైన బడ్జెట్ ఇది

- బడ్జెట్ ను చూసి ఓర్వలేక జగన్ బృందం అసత్య ఆరోపణలు - మాజీ మంత్రి పల్లె.

పుట్టపర్తి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ఏపి అసెంబ్లి చరిత్రలో నిలిచిపోయే అద్భుతమైన బడ్జెట్ ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎంతో అనుభవంతో రూపొందించారని మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ లాంటి బడ్జెట్ ను ప్రవేశపెట్టినందుకు ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ,ముఖ్యపాత్ర పోషించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇలాంటి బడ్జెట్ ను ఎన్నడూ చూడలేదని, రాష్ట్ర ప్రగతికి ఈ బడ్జెట్ నాంది అని తెలిపారు. ముఖ్యంగా ఈ బడ్జెట్ లో బిసి, ఎస్సి, ఎస్టి, వర్గాలకు పెద్దపీట వేసిన బడ్జెట్ను రూపొందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ఐదేళ్ళ వైసీపి పాలనలో ప్రజలకు మంచి చేసే బడ్జెట్ ను ఏరోజైనా రూపొందించారా అని వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. వైసిపి పాలనలో రాష్ట్ర ప్రగతి 50 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లాడని, రాష్ట్రాన్ని నాశనం చేశారని, ప్రజలు ఎన్నికల్లో గెలిపిస్తే అసెంబ్లికి రాకుండా తాడెపల్లి ప్యాలేస్‌లో కూటమి ప్రభుత్వం పై బరద చల్లడమే పనిగా చేస్తున్నారని మండిపడ్డారు. వివిధ వర్గాల సంక్షేమం కోసం రూ 73,720 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ పథకం గురించి ఆర్థిక మంత్రి బాగా చెప్పారని పేర్కొన్నారు. అలాగే మంత్రి పయ్యావుల కేశవ్ గత ప్రభుత్వం పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుక పడ్డ తీరును ఆయన గుర్తుచేశారు.

## శానిటేషన్ వర్కర్స్‌కు బకాయి వేతనాలు చెల్లించాలి

- ఆర్డఇఓకు వినతిపత్రం అందించిన సిఐటియు నాయకులు




వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ధర్మవరం, నవంబర్ 11 ప్రభాతవార్త

ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఫరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్ (ఆయాలకు) పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలోధర్మవరం ఆర్‌డిఓ మహేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్మికులు సిఐటియు నాయకులు ఈ సందర్భంగా జెవి.రమణ సిఐటియు మండల కన్వీనర్, టి.ఆయూబ్‌ఖాన్, ఎల్.ఆదినారాయణ మండల కో కన్వీనర్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్‌కు నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్‌డిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు, నాగవేణి, లక్ష్మిదేవి, చౌడమ్మ, జయమ్మ, అంజినమ్మ, వరలక్ష్మి, ఫరాన, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## చిత్రకళ ఉపాధ్యాయుడికి విశిష్ట గౌరవం



అవార్డును అందుకుంటున్న ఉపాధ్యాయుడు

రామగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త

విజయవాడ నగరానికి చెందిన అంతర్జాల పత్రిక 64 కళలు డాట్ కామ్ వ్యవస్థాపకుడు కళాసాగర్ ఆర్ట్ ఆఫ్ ఏపి పుస్తకం రూపొందించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 300 మంది ప్రతిభావంతమైన చిత్రకారుల జాబితాను అందులో పొందుపరిచి విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టూరిజం హరిత బేరం పార్కులో పుస్తక రూపంలో ఆవిష్కరించడం జరిగింది. అందులో పేరూరు గురుకుల పాఠశాల చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీరాములకు చోటు లభించింది. ఈ పుస్తకంలో స్థానం లభించినందుకుగాను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శ్రీరాములను అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సివి.రాజు పాల్గొనడం జరిగింది.

## ఏపి యుటిఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా శెట్టిపి జయచంద్రారెడ్డి వరుసగా మూడోసారి ఎన్నిక

రామగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త



శెట్టిపి జయచంద్రారెడ్డి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్), శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా రామగిరి మండలం గంతి మర్రి ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న శెట్టిపి జయచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం రోజున కదిరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత ఉన్నత పాఠశాలలో జరిగిన సత్యసాయి జిల్లా స్వర్ణోత్సవ మహా సభలలో వరుసగా మూడవసారి(03) ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జయచంద్రారెడ్డి గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులుగా రెండుమార్లు, ఉమ్మడి అనంతపురం జిల్లా ఫ్యాప్టో చైర్మన్‌గా కొనసాగారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం యుటిఎఫ్ కొనసాగిస్తుందని తెలిపారు. ఈయన ఎంపిక పట్ల రామగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు శివయ్య, వినయ్‌కుమార్, నాయకులు సకల చంద్రశేఖర్, సురేష్, గోపాల్‌రెడ్డి, మల్లేష్, మల్లికార్జున, ఆదినారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



పుట్టపర్తిలో మైనార్టీ డెవలప్‌మెంట్ ఫోరం మరియు మైనార్టీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మౌలానా ఆజాద్ జయంతి వేడుకలు

